## వైభవంగా శ్రీపంచమి వేడుకలు



**ఉయ్యూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** శ్రీ పంచమి పర్వదిన సందర్భంగా ఉయ్యూరు ఏజికే నగర్ లోని శ్రీ విజయ దుర్గ భవానీ దేవి ఆలయంలో శ్రీ శ్యామల నవరాత్రులలో భాగంగా శుక్రవారం అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. విశేష పర్వదినం సందర్భంగా శారదా మాత రూపంలో కొలువుతీరిన దుర్గాభవాని అమ్మవారిని భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను అమ్మవారి ప్రసాదంగా పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో పిల్లలకు అక్షరాభ్యాసాలు,అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమాలను దేవస్థానం నిర్వాహకులు ఆర్.నరేష్ పర్యవేక్షించారు.

## పెడనలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** యువనేత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు పెడన మండలంలో టిడిపి నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అర్జా నగేష్ పెడన మండల టిడిపి అధ్యక్షులు శలపాటి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ ఆధ్వర్యంలో పెడన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సామాజిక సేవే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగుల ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంకేపూడి పి ఎ సి ఎస్ అధ్యక్షులు కట్టా నాగరాజు పంద్రాజు లక్ష్మణ కన్నెపోటి సాయికిరణ్ యాదవ్ మురాల ఫణి పరసా చిన్నా మోటేపల్లి బోస్ తిక్కిశెట్టి ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండు పాలెంలో పశువైద్య శిబిరం



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** గుండు పాలెం నందు ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో పశువైద్య చికిత్సలు గర్భకోశ వ్యాధులకు వ్యాధి నిరోధక టీకాలు నట్టల నివారన మందులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు అవగాహన సదస్సులు రైతులకు నిర్వహించడం జరిగింది. దీనిలో ఎస్ ఎస్ ఎస్ ఫిమేల్ కాఫ్ దుడలకు ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. దీనిలో చిన్నాపురం పశు వైద్యులు డాక్టర్ హిమనీ రెడ్డి వి ఎల్ వో రమేష్ ఏ హెచ్ ఏ నాగేశ్వరావు పి ఎ సి ఎస్ అధ్యక్షులు తూమాటి బసవయ్య సర్పంచి తూమాటి శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ప్రోత్సాహకాలను అందజేశారు.

## ఎస్ఐ అర్జునరాజును కలిసిన వైసిపి శ్రేణులు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఎస్ ఐ అర్జునరాజును కలిసి పట్టు శాలువాతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మానశీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ మల్లయ్య, గ్రామ సర్పంచ్ సాదు పాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, ఉప సర్పంచ్ మండపాటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వీ కుటుంబరావు, సతీష్ విక్రమ్ వెంకటేష్, నటరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ అర్జునరాజుకు ఘన సన్మానం నిర్వహించిన జనసేన నాయకుడు నందమూరి



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జనసేన సీనియర్ నాయకులు నందమూరి తిరుమలరావు ఎస్ ఐ అర్జునరాజును మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో సన్మానించి ఫ్లవర్ బొకే అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గూడూరు మండలంలోని మండల పార్టీ అధ్యక్షుడు గోపి నాగబాబు మరియు ప్రధాన కార్యదర్శి తోట వేణు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ప్రస్థానానికి అద్దం పట్టేలా కూటమి పాలను కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా యువగళం పాదయాత్ర కోటికి పైగా సభ్యత్వాలు కార్యకర్తలకు ఐదు లక్షల బీమా నిరంతర ప్రజా దర్బారులు నిర్వహించడంలో లోకేష్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని నాయకులు తెలిపారు. అనంతరం మండలంలోని ప్రధాన కూడలిలో కేక్ లు కట్ చేసి బాణసంచా కాల్చి మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు ప్రధాన కార్యదర్శి తోట వేణు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు అన్నం హరి రామ కృష్ణ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్ హాస్పటల్ సూపర్నెంట్ నరేంద్ర నాయకులు యర ప్రసాద్ కాట్రగడ్డ రత్నబాబు అట్లూరి శ్రీను కాట్రగడ్డ సత్యనారాయణ మునగాల భాస్కర్ బేతల స్వామి గొరిపర్తి చంద్రశేఖర్ గుంటూరు వెంకటరత్నం గొరిపర్తి బుచ్చిరాజు బచ్చుల శ్రీను పొలాగని గోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం

**అమలాపురం,జనవరి 23 (వార్తాప్రభ) :** అమలాపురం.అల్లవరం మండలం మొగలమూరు పంచాయతీ శిరిగట్లపల్లి లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు.అగ్ని ప్రమాదంలో పల్లి ఏసుబాబు కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు.విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచె రమణారావు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు శుక్రవారం సాయం అందించారు. బాధిత కుటుంబాలకు,మంచం,వంటసామాగ్రి,నిత్యావసర సరుకులు,దుస్తులు, కూరగాయలను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేశారు. సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రొక్కాల చిన్ని,వెన్నపు రవి, చిలకపాటి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు,వైసీపీ నాయకులు పందిరి సుబ్బరాజు,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమిల్లి శ్రీనివాసరావు,



పరమట రాజేష్,విప్పర్తి రమేష్,కుంచె అర్జున్,దాసరి అంజి,కొంకి మునింద్ర,పరమట మురళీ కృష్ణ,పరమట నాగరాజు, పోలినాటి భీమేష్, ముత్తాబత్తుల గణేష్, మణికంఠ,నూకపెయ్యి మనోజ్ కుమార్,వాకపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించిన కెవిఆర్ విద్యా సంస్థలు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, ఆజాద్ హిందు ఫౌండేషన్ స్థాపకులు సుభాష్ చంద్రబోసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ స్వతంత్ర పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర మరపురానిది మధురమైనది మహోన్నతమైనదని సూర్య చంద్రులు ఉన్నంతవరకు స్థిర స్థాయిగా వారి పేరు నిలిచి ఉంటుందని ఆయన చెప్పారు. మనమందరం ఆయన అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వరరావు( కె వి ఆర్) మాట్లాడుతూ మీ మా మనందరి కె.వి.ఆర్ విద్యాసంస్థలు ఎప్పుడు కూడా విలువలతో కూడిన విద్యను తరగతి గదులలో నేర్పించడంతో పాటు నేటి విద్యార్థుల రేపటి బంగారు భవిష్యత్తు కొరకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వటం బంగారు జీవితాలకు పరమపద సోపానాలుగా నిలవటం జరుగుతోందన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి స్వతంత్ర సమరయోధుల సేవలు తప్పక గుర్తించి ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడలలో నడవాలి అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంగా చదువుకొని కన్నవారికి ఉన్న ఊరుకు వారధిగా నిలిచి కేవీఆర్ విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలన్నారు. జ్యోతి, రామకృష్ణ, రమ్య, ముస్తఫా, చెన్నకేశవ, విజయ్ ఇతర టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

### -టిడిపిలో ప్రకాశిస్తున్న టిడిపి పట్టణ అధ్యక్షులు సకూరి ధనంజయ రెడ్డి

**చంద్రగిరి,జనవరి 23 (వార్తాప్రభ) :** చంద్రగిరిలోని ప్రభుత్వ హాస్పిటల్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన టిడిపి పట్టణ అధ్యక్షులు సకూరి ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా హాస్పిటల్ వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలను పరామర్శించి, వారికి మరియు నవజాత శిశువులకు ఉపయోగపడే పండ్లు, బ్రెడ్ మరియు ఇతర పోషకాహారాలను ఎమ్మెల్యే ,కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేశ్ యువతకు స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు సకూరి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ ప్రజలకు దగ్గరైన తీరును ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో నడవాలని, ఆయనకు ఆ భగవంతుడి ఆశీస్సులు



ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.” అని సకూరి ధనంజయ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల ,ఏఎంసీ చైర్మన్ గౌస్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ మండలం లోకేష్, కడియాల రవితేజ యాదవ్, కాపు బ్రదర్స్ తులసి, సునీల్, టిడిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ లీలా కృష్ణ, రెండవ వార్డ్ మెంబర్ ఉగ్రాణం గుర్నాథ్ రెడ్డి ,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి స్వనిధి పథకం తో వీధి వ్యాపారులకు సాధికారత కల్పించండి



**తిరువూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** నగర పంచాయతీ కమిషనర్ మనోజ కార్యాలయం లో శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆత్మ నిర్భర్ నిధి 2.0 కార్యక్రమం జరిగినది...ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమీషనర్ మాట్లాడుతూ ఈ పథకం సమాజం లో ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వీధి వ్యాపారస్తులకు మరింత మెరుగైన అవకాశాలు అందించడానికి మరియు సమాజంలో అభివృద్ధి సాధించడానికి స్వానిది పథకం ఎంతగానో ఉపయోగపడు తుందని దానిని నగరంలోని వీధి వ్యాపారస్తులు అందరూ ఉపయోగించుకోవాలని నగర కమీషనర్ మనోజ తెలియజేసినారు.మనకు జాతీయ బ్యాంకుల ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ తో మెప్మా వారి ద్వారా ఇప్పించే అవకాశం ఉందని,దీనిలో భాగంగా ఇప్పటివరకు మన నగరంలో 428 మంది లబ్ధిదారులకు ఒక కోటి 40 లక్షల ఐదువేల రూపాయలు బ్యాంకులు ద్వారా,మన మెప్మా వారు ఇప్పించినారు. కావున ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారిని వీధి వారీగా సర్వే చేయించి ఈ పథకం లబ్ధి పొందే విధంగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ నుండి ఎల్.హెచ్ డి.ఆర్.పి రీటా ఈ ప్రోగ్రాం పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగించాలి



**కాకినాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎస్పీ ఆఫీసు మీదుగా భానుగుడి, మెయిన్ రోడ్ బాలాజీ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హెల్మెట్ వాడకంపై అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించిన ద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందుతారని జిల్లా రోడ్డు సేఫ్టీ సభ్యురాలు బోడపాటి కాంతం అన్నారు. హెల్మెట్ వినియోగించాలని కాంతం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఏ శ్రీనివాసరావు, డిటిసి శేఖర్, ఆర్టీవో మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్ సుమతి, ఇంకా రవ్వ దేవి, దేవారపు నాగమణి, మర్రి సుజాత తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకొని జి.కొండూరు మండల పరిధి లోని గుర్రాజుపాలెం గ్రామంలో దేవాలయం వద్ద శుక్రవారం గ్రామస్తులతో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయిస్తున్న అంగన్వాడీ కార్యకర్త సుభాషిణి

**-జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :**

## మండల టిడిపి కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు సంబరాలు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవ సంబరాలు లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే), మండల టిడిపి మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ రాజా, టిడిపి సీనియర్ నాయకులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షులు కే బద్రీనాథ్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు శివ బాజీ, వేమిరెడ్డిపల్లి టిడిపి నాయకులు పంతంగి రమేష్,జివిఆర్, ముత్తం శెట్టి వంశీ, రాయల రాజా,అశోక్, మల్లి, నారాయణ కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్నారు. జన్మదిన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా భారీ కేకు కట్ చేసి పంపిణీ చేశారు.

## ఓడ వాడల లోకేష్ జన్మదినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రెల, కలగర నరసాపురం కొర్లమండ కొండపర్వ చంద్రుపట్ల విస్సన్నపేట బస్టాండ్ సెంటర్ ఇతర ప్రాంతాలలో విద్యామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాధాకృష్ణల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, బహదూర్ భాష, తాత కుంట్ల టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, దునకా సత్యనారాయణ, కేజీ స్వామి రాజశేఖర్, పలగాని సత్యనారాయణ, రంగారావు యాసీన్ నందమూరి వెంకటేశ్వరరావు కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్నారు

## ఉచిత సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా వసంత పంచమి





**కిర్లంపూడి,జనవరి 23 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం వసంత పంచమి పురస్కరించుకొని వివిధ పాఠశాలలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. గెద్దనాపల్లి గ్రామంలో గల డాక్టర్ ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఇను కోటి గంగాధర్ ఆధ్వర్యంలో ఇనకోటి సూరిబాబు సతీమణి లావణ్య దంపతులచే పూజారి చలపతి వివిధ విశేష పూజా కార్యక్రమాలు సరస్వతి దేవికి నిర్వహించారు. పిల్లలకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల నూతన యాజమాన్యం నవీన్ రవి కృష్ణ అధ్యక్షతన చేపట్టారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తే సరస్వతీ కటాక్షం కలుగుతుంది అనారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ వేణి సంధ్య స్వాతి ధార్మిక పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొలికిపూడి ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**తిరువూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో ఐటీ శాఖ & విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమం లో బొమ్మసాని మహేష్, ఆకుల ప్రసాద్, సింధు శ్రీను, గద్దె కృష్ణారెడ్డి,లోకేశ్వరావు, వనపర్ల దేవిడ్ రాజు, మల్లవరపు చైతన్య, హన్నీ, ముత్యాల మధుబాబు, భూమా సురేష్, నామ గోపాల్, దానయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు

# న్యాయవాదిపై దాడి పట్ల ఖండన

**తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి**

**ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం లీగల్: సిద్దిపేటలో నిన్న న్యాయవాది అశోక్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు,తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణచట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??.రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న కీలక సమయంలో న్యాయవాదిపై కోర్టులో దాడి జరగడం హేయమన్నారు.న్యాయవాదిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు.న్యాయవాదుల రక్షణ విషయంలో తెలంగాణ బార్ ఫెడరేషన్ వారు రేపటి నుండి చేపట్టనున్న నిరహార దీక్షలకు మద్దతు ఇస్తున్నామని,ఈదీక్షలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యేవరకు కొనసాగించాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్,ఎర్రపాటి కృష్ణ,ఎన్.నరసింహ చారి,వడ్లకొండ హరిప్రసాద్,గంగిరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పేద, మెరిట్ విద్యార్థులకు అన్నివేళల అందుబాటులో ఉంటాం

**బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):**ప్రభుత్వ పాఠశాలలోనీ పేద విద్యార్థులు బాగా చదువుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా రాయదుర్గం జెడ్పీహెచ్ ప్రభుత్వ పాఠశాల మరియు ఖాజాగూడ జెడ్పీహెచ్ పాఠశాలలో 250 మంది విద్యార్థిని,విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి,ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టమని,పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు, మా నాన్నగారు మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని,వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి,వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని,ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని,విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు, భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్,కృష్ణ ముదిరాజ్,నరేందర్ ముదిరాజ్, దయాకర్,అమర్,సురేందర్, శ్యామ్ యాదవ్.ఇందిరా,దుర్గా రామ్, పద్మ, అరుణ్, కిషోర్, సుధ,రాజేశ్, కిరణ్,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర ఎనలేనిది -.రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు...

**కూకట్ పల్లి, జనవరి23(వార్తాప్రభ):**కాంగ్రెస్ పార్టీలో సైతం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ కంటే గొప్ప పేరు ఉండడంతో పాటు



జననం తప్ప మరణం లేని గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది సుభాష్ చంద్రబోస్ అని అన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు. ఛత్రపతి శివాజీ ధర్మ రక్షణ సేన వ్యవస్థాపకుడు కర్ర వేణు గోపాల్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీ రోడ్డు నెంబర్ 1 వద్ద ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించి జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అని ఏర్పాటు చేసి దేశాన్ని ఒక్కతాటిపైకి తీసుకొని వచ్చి బ్రిటీషర్లపై పోరు చేసేలా చర్యలు చేపట్టారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న వికసిత భారత్ నిర్ణయాన్ని సుభాష్ చంద్రబోస్ ఆలోచనల నుంచి స్వీకరించడం జరిగిందని అన్నారు. దేశంలోని యువతకు రానున్న నూతన తరానికి ఆయన స్ఫూర్తి ఎంతో మేలు చేస్తుందని ఆ విధంగానే యువత కూడా ఆలోచనలతో అడుగులు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, బిజెపి నేతలు నరేష్, స్రవంతి, ప్రియతమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యంజల పద్మయ్య, కుమార్ యాదవ్, వినోద్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు వరం "పీఎం స్వనిధి"!!

- మోదీ సందేశంతో ఉత్సాహం నిండిన వ్యాపారులు
- ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన వ్యాపారులు, మెప్మా సిబ్బంది

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశంలోని లక్ష మంది వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు, క్రెడిట్ కార్డుల పంపిణీని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం కేరళ రాష్ట్రంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని గోదావరిఖనిలోని పలు బ్యాంకుల్లో స్థానిక వీధి వ్యాపారులు, మెప్మా ఆర్.పిలు ఆసక్తిగా వీక్షించారు.స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎం.ఎల్. పురం శాఖ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గోదావరిఖని శాఖ)లలో ఈ ప్రత్యక్ష ప్రసారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన పథకాల ప్రాధాన్యతను, వారు ఆర్థికంగా ఎలా ఎదగాలో ప్రధాని తన సందేశంలో వివరించారు. ఈ ప్రసంగాన్ని విన్న



వ్యాపారులు, మెప్మా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# జాతరకు సర్వం సిద్ధం!!

- ముస్తాబైన గోదావరిఖనిలోని "రెండవ మేడారం"
- భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు
- వనదేవతల కొలువుతో ఆధ్యాత్మిక సందడి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో రెండో మేడారంగా ప్రసిద్ధి చెందిన సమ్మక్క-సారలమ్మ జాతరకు సర్వం సిద్ధమైందని స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ, సింగరేణి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ అలాగే జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో నిరంతర పారిశుద్ధ్య పనులు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పుణ్యస్నానాల కోసం ప్రత్యేక స్నానపు గదులు, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా జాతర మైదానమంతటా మెరుగైన లైటింగ్ వ్యవస్థను సిద్ధం చేశామని అన్నారు. సింగరేణి యంత్రాంగం, నగరపాలక సంస్థ సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశ్రామిక వాసులు పెద్ద ఎత్తున ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎండోమెంట్ అధికారులు, జాతర కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. పోలీస్ యంత్రాంగం కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తూ భద్రతా పరమైన చర్యలను పర్యవేక్షిస్తోంది అని పూర్తి వివరాలు తెలిపారు.

# ప్రతి ప్రాణం విలువైనదే!!

- రోడ్డు భద్రత అందరి బాధ్యత
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- ఎన్టీపీసీలో అట్టహాసంగా 'అరైవ్--అలైవ్' సదస్సు
- పాటలు, లఘు చిత్రాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన
- సంస్థలో ప్రతి ఉద్యోగీ ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే
- క్రమశిక్షణే కవచం.. రోడ్డు భద్రతే మా ప్రాధాన్యత
- ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి ప్రాణం ఎంతో విలువైనదని, నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీపీసీ టౌన్?షిప్?లో అట్టహాసంగా 'అరైవ్--అలైవ్' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు, ఆటో డ్రైవర్లకు , ఎన్టిపిసి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. మన తప్పు లేకపోయినా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, వాహనం నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రమాదాల బారిన పడి అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసిక వేదన అనుభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమ మరో ముఖ్య అతిథి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ......తమ సంస్థలో పని చేసే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించేలా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "నేను తప్పు చేయను.. ఎదుటివారిని తప్పు చేయనివ్వను" అనే నినాదంతో అందరితో ప్రతిజ్ఞ చేయించి, రోడ్డు భద్రతా పోస్టర్లను ఆవిష్కరించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే జరిగే అనర్థాలను షార్ట్ ఫిలిమ్స్, కళాకారుల పాటలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసు అధికారులు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ, ఏసీపీలు రమేష్, శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృత్యువుతో ముద్దులాట!!

- కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం
- స్తంభాలపై అడ్డగోలుగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలి
- స్తంభానికి స్తంభమే ఆధారం..తక్షణమే స్పందించాలి
- ప్రాణాలు పోయాక స్పందిస్తారా?
- 49వ డివిజన్ వాసుల నిలదీత

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న అడ్డగోలు కేబుల్ వైర్లు 49వ డివిజన్ ప్రజల పాలిట శాపంగా మారాయి. పద్మావతి కాలనీలోని ఒక ప్రధాన విద్యుత్ స్తంభం కేబుల్ వైర్ల భారంతో పూర్తిగా దెబ్బతిని, విరిగిపోవడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఆ స్తంభం పక్కనే ఉన్న ఒక ప్రైవేటు టెలికాం స్తంభాన్ని ఆనుకొని ప్రమాదకర స్థితిలో నిలబడి ఉండటం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది.ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ విద్యుత్ స్తంభాలపై అడ్డగోలుగా కేబుల్స్ వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షం లేదా గాలి వీచినా ఆ స్తంభం ఎప్పుడు కూలిపోతుందో అని కాలనీ వాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఏదైనా పెను ప్రమాదం సంభవించక ముందే సంబంధిత విద్యుత్ శాఖాధికారులు, మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని, సదరు స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలు పోయాక స్పందిస్తారా అని 49వ



డివిజన్ వాసుల నిలదీతపై ఏదైనా అపశ్రుతి జరగకముందే యంత్రాంగం మేల్కొంటుందా? లేక ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తుందా? అనేది వేచి చూడాలి.

# గాంధీనగర్‌లో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సాంక్షన్

*గాంధీనగర్లో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.*



**ఎల్బీనగర్ /వార్త ప్రభ (జనవరి 23):** బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించి,సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సాంక్షన్ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కాలనీలో రోడ్లు,డ్రైనేజీ, వీధి దీపాలు,పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి,ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని,అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ

# హైదరాబాద్

# ప్రణాళికాబద్ధంగా, దశల వారీగా అభివృద్ధి పనులు

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రాయదుర్గం లో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక నేతలు తో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ఒక ప్రణాళిక ప్రకారం దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.రాయదుర్గం గ్రామం లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నామని,వర్షాలు కురిసినా నీరు నిలువకుండా,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేస్తాం అని అన్నారు.అలాగే నాణ్యతా పరిమానాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత కంట్రాక్టర్ కు ఆదేశించారు.అలాగే డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ ముదిరాజ్, సురేష్, దయాకర్ ,శ్రీశైలం,బ్రహ్మయ్య,దుర్గా రామ్,శేఖర్,సుమన్,ప్రకాశ్,ఇందిరా,స్థానిక నేతలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర లోకంలోకి చిన్నారుల అడుగులు!!

**ఆరోగ్యకరమైన ఎదుగుదలకు "అన్నప్రాసన"**

**విద్యా వైభవానికి నాంది సరస్వతీ పూజతో ప్రారంభం**

**ఇందిరానగర్-2 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సునీత**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)**చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులతో అక్షర లోకంలోకి చిన్నారుల అడుగులు పడటం శుభసూచకమని ఇందిరానగర్-2 అంగన్?వాడీ కేంద్రం టీచర్ సునీత అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరానగర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా పలువురు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ సునీత మాట్లాడుతూ.. వసంత పంచమి రోజున అక్షర జ్ఞానం ప్రారంభించడం పిల్లల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అంగన్?వాడీల ద్వారా పిల్లలకు అందుతున్న విద్యా, ఆరోగ్య సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారి పిల్లల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలపై హర్షం వ్యక్తం చేశారు. వేడుకల అనంతరం పిల్లలకు తీపి పదార్థాలను పంపిణీ చేశారు. స్థానిక మహిళలు, అంగన్?వాడీ సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# చదువుల తల్లి సరస్వతిని విద్యార్థులు పూజించాలి

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**





**హైదరాబాద్ :జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి ఒక్క విద్యార్థి చదువుల తల్లి సరస్వతిని పూజించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. వసంత పంచమి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ లో గల అంబా భవాని ఆలయంలో విజయ మేరీ స్కూల్ విద్యార్థులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై అంబా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కిట్టు, కన్నా, రాము, నాగభూషణం తోపాటు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ప్రపంచ శాంతికి ప్రమాదంగా మారుతున్న ట్రంప్ విధానాలు

ప్రపంచ రాజకీయ యవనికపై మరోసారి ఉత్కంఠ రేగుతోంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న దూకుడు వైఖరి, వివాదాస్పద నిర్ణయాలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఒకప్పుడు ట్రంప్‌కు అండగా నిలిచిన వర్గాల నుంచే ఇప్పుడు వ్యతిరేకత వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం ట్రంప్ విధానాలపై వ్యంగ్యాస్త్రలు సంధించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వైరల్ అవుతున్న వ్యంగ్యం ఇటీవల దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా గాజాలో 'శాంతి మండలి' ఏర్పాటుపై ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఎలాన్ మస్క్ తూర్పారబట్టారు. ఇది శాంతి మండలి కాదు.. కేవలం ఒక ముక్క మాత్రవే అంటూ మస్క్ చేసిన ట్వీట్ నెట్టింట సంచలనం సృష్టించింది. గ్రీన్‌లాండ్, వెనెజువెలా వంటి ప్రాంతాలను ప్రస్తావిస్తూ.. శాంతి స్థాపన ముసుగులో భూకబ్జా రాజకీయాలు లేదా విస్తరణవాద ధోరణులు సాగుతున్నాయని మస్క్ పరోక్షంగా హెచ్చరించారు. ఇది ట్రంప్ తీసుకుంటున్న అంతర్జాతీయ నిర్ణయాల వెనుక ఉన్న అసంతృప్తిని స్పష్టం చేస్తోంది. వ్యక్తిగత అహంకారమా? ట్రంప్ రాజకీయ శైలి ఎప్పుడూ వివాదాస్పదమే. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆయన అనుసరిస్తున్న విధానాలు వాస్తవాలకు దూరంగా ఉండే ప్రకటనలుగా మారుతున్నాయి. ఇతర దేశాలను ఆర్థికంగా సైనికంగా భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. అంతర్జాతీయ శాంతి ఒప్పందాలను పక్కన పెట్టడం ద్వారా సవాల్ చేస్తున్నారు. విమర్శకుల అభిప్రాయం ప్రకారం.. ట్రంప్ అమెరికా ప్రజాస్వామ్య సంప్రదాయాల కంటే తన వ్యక్తిగత అహంకారానికే పెద్దపీట వేస్తున్నారు. విదేశీ దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అస్థిరత వైపు నెడుతున్నాయి. ప్రపంచ యుద్ధాలు ఒక్కరోజులో పుట్టవు. అతిజాతీయవాదం, బలాధిక్యత ప్రదర్శించాలనే తపన నెమ్మదిగా దేశాల మధ్య చిచ్చు పెడతాయి. ఒకప్పుడు ప్రపంచానికి ప్రజాస్వామ్య పాఠాలు నేర్పిన అమెరికా నేడు సామ్రాజ్యవాద ధోరణులతో సాగుతుండటం ప్రమాదకర సంకేతం. ట్రంప్ హయాంలో పెరిగిన డ్రోన్ దాడులు, వైమానిక దాడులు.. ఇతర దేశాలపై విధిస్తున్న సుంకాల బెదిరింపులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సైతం దెబ్బతీస్తున్నాయి. వ్యవస్థాపకుల ఆశయాలకు విరుద్ధం అమెరికా నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, బెంజమిన్ ఫ్రాంక్లిన్ వంటి మహనీయులు కలలుగన్న అమెరికా ఇది కాదు. ఇతర దేశాలతో సామరస్యంగా ఉంటూ మానవాళి అభ్యున్నతికి తోడ్పడాలన్న వారి ఆశయాలకు ట్రంప్ విధానాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అంతర్జాతీయ చట్టాలను, మానవ హక్కులను కాలరాస్తూ ముందుకు వెళ్లడం వల్ల చివరికి అమెరికా తన మిత్రదేశాల విశ్వాసాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మేల్కొనాల్సిన సమయం ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం అమెరికా పౌరులే కాదు, ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ దూకుడు వైఖరిని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. శాంతి, ప్రజాస్వామ్యం కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలి. చరిత్ర నేర్పిన చేదు పాఠాలను గుర్తు చేసుకుని, మరో ప్రపంచ విపత్తు సంభవించకముందే అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. లేకపోతే, అగ్రరాజ్యపు అహంకారం ప్రపంచాన్ని చీకట్లోకి నెట్టే అవకాశం ఉంది.

## నారా లోకేష్ ను ఢీకొట్టే దమ్ము జగన్మోహన్ రెడ్డికి లేదు

**- మొహమ్మద్ ఫతావుల్లా**



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు తమీం అన్సార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ తనయుడు కేశినేని వెంకట్ హాజరై కేక్ కట్ చేసి అందరి తరపున నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ సభ్యతాలను కోటి సభ్యతాలకు చేర్చడం ద్వారా ఆనాటి కాలంలో ఎన్టీఆర్ కు ఉన్న చరిష్మా ఈరోజు నారా లోకేష్ కు ఉందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేసిన నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే ఆయనకు ఆరోగ్యం మంచిగా ఉంటుంది తప్ప చంద్రబాబు నాయుడు స్థాయికి చేరుకోలేరని అన్నారు .జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర కాదు కదా తలకిందుల యాత్ర చేసిన కూడా నారా లోకేష్ ను ఢీకొట్టలేరని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, మార్కెటింగ్ యాడ్ ఉపాధ్యక్షులు మాధవ్, 55వ డివిజన్ అధ్యక్షులు జాహిద్, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు షేక్ నసీమా, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు చైతన్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణరావు, సయ్యద్ కరీముల్లా,భవాని శంకర్ , వడ్డాది నరేష్ ,పి శ్రీను, పితా బుజ్జి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమమే ధ్యేయంగా, నగరాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి**



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల క్షేమమే ధ్యేయంగా, నగరాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో శాఖాధిపతులతో 2026-2027 బడ్జెట్ అంచనాలపై స్టాండింగ్ కమిటి సమావేశం లో సమీక్షించారు. ఈ సమావేశంలో అకౌంట్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి రెవెన్యూ , క్యాపిటల్, ఆదాయం, ఖర్చుల పై చర్చించారు. నగరాభివృద్ధికి, శాఖల వారిగా వారికి అయ్యే ఖర్చు, ఆదాయం వివరించారు. ప్రజల క్షేమం, నగరాభివృద్ధి కోసం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, నగరాభివృద్ధి స్వచ్ఛత, ప్రజారోగ్యంకు ప్రాముఖ్యత ఇవ్వాలని, సవరణలతో బడ్జెట్ ను ఆమోదించి కౌన్సిల్ లో ప్రవేశట్టమని మేయర్ అన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శుక్రవారం వారం వసంత పంచమి పర్వదినానచదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినశీ పురస్కరించుకొని స్థానిక వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో 3సంవత్సరాలు వయస్సు గల చిన్నారులకు శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయించి, పలక, బలపాలు,బ్యాగ్ ఉచితం గా ఇచ్చినట్లు పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ వి ఆర్ కే బుక్స్ ఏజెన్సీ అధినేత రామకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించడాన్ని అభినందించారు అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం లో పాల్గొనటం తనకు ఎంతో ఆనందం గా ఉందని సంతోషం వ్యక్తం చేసారు. కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులు పాల్గొనటం విశేషశీ గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో 45మంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పుప్పాల అంజలి, కఠారి జ్యోత్స్న, సుధీర్, షాలిని, ఖమార్ జహాన్, జబినా, ప్రసన్న, ముంతాజ్, లక్ష్మి, ఫార్హానా, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ 51 వ,డివిజనులో ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51 వ,డివిజనులో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత ప్రభుత్వం నిరంకుశ పాలన కు చరమాగీతం పాడేందుకై శంకరావం పూరించి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ముఖ్య భూమిక పోషించియువగళం పాదయాత్ర తో కూటమి విజయానికి పునాదులు వేసిన విద్యా , ఐ టి శాఖ ల మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 51 వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి, కుంచెం దుర్గారావు, బెవర రవి కుమార్మరియు కమిటీ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తనయులు కేశినేని వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కేక్ పంపిణి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం లో ప్రజల నుండి తెలుసుకున్న ప్రతి సమస్యను తీరుస్తూ, అటు విద్యా మంత్రిగా విద్యా వ్యవస్థలో విద్యార్థులకు లబ్ది చేకూరే విధంగా అనేక విప్లవత్మాక మైన మార్పులు తీసుకోస్తు, ఇటు ఐ టి మంత్రి గా పెట్టుబడి దారులను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ, లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులు పాలిట కల్పవృక్షంలా,యువత భవిష్యతు కై బంగారు బాటలు వేస్తూ ముందుకు వెళ్తున్న నారా లోకేష్ ని ప్రతి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నగరాల కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ సుఖాసీ కిరణ్ కుమార్,గొల్లపూడి




వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల మాధవ,తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు బంక నాగమణి, శనీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు నవీన్ మహేష్,పశ్చిమ నియోజకవర్గం బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి తమ్మిన శేఖర్,కుంచెం బాలకృష్ణ,సుఖాసీ రమణ,పొట్నూరి శేషు, కిలిమి నాగరాజు, గూడెల మాధవ,సుఖాసీ లీలా ప్రసాద్,పద్మనాబుని వెంకటేశ్వర్లు, పీతలకనకారావు,బల్లా బాజీభాస్కర్,కొల్లిరాజు,కొల్లి అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు....

# దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే







**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహణ తో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం అయోధ్యనగర్, రామలింగేశ్వర పేట ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు వీఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు, సబ్?యూనిట్ అధికారి సాంబశివరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

**నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే**




**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-2 కార్యాలయం, నందు సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 16 కేసులపై విచారణ జరిపి వారికి రూ 4,830/- రూపాయలు జరిమానా విధించారు. మరోసారి మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని మొబైల్ కోర్ట్ జడ్జి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సురేంద్రనాథ్, వడ్డాది శ్రీనివాసరావు , జైపాల్,శివరామ కృష్ణ, యేసు రత్నం, మేరుగా రాజేష్, బుజ్జి బాబు మరియు గోపిరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంఘ్ నూతన వైస్ చైర్మన్లకు ఘన సత్కారం



**ఇబ్రహీంపట్నం,జనవరి 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే సంఘ్ ధ్యేయమని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, బ్రాంచి కార్యదర్శి గద్దా సురేష్ అన్నారు. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు ఎంప్లాయిస్ సంఘ్ బ్రాంచి నూతన వైస్ చైర్మన్లుగా ఎన్నికైన కోండ్రు కిషోర్ బాబు, పి.బి.సుబ్రహ్మణ్యంల అభినందన సత్కార సభ వ్యాగన్ వర్క్ షాపు సంఘ్ కార్యాలయంలో చైర్మన్ గూడవల్లి సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ సంఘ్ రాజీలేని పోరాటాలు చేసి ఎన్నో కార్మిక హక్కులు సాధించినట్లు తెలిపారు. 8వ వేతన సంఘం త్వరతగతిన ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్లు కార్మికుల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా సంఘ్ పేరు ప్రతిష్టలు నిలపాలని కోరారు. నూతన వైస్ చైర్మన్లు కిషోర్ బాబు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమపై నమ్మకంతో వైస్ చైర్మన్లుగా బాధ్యతలు అప్పగించిన జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్య, జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భాను ప్రసాద్, డివిజనల్ ప్రెసిడెంట్ ఇనాయత్ పాషా, డివిజనల్ సెక్రటరీ అరుణ్ కుమార్, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ గద్దా సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. అనంతరం నూతన వైస్ చైర్మన్లను సంఘ్ నాయకులు, కార్మికులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ్ వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి పి.విమల్ సాయి, అసిస్టెంట్ సెక్రటరీ పామర్తి శివనాగేశ్వరరావు, ఎస్.బోయాజ్, ఆర్.ఎన్.మద్దయ్య, కూనుబిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట సౌత్ పి హెచ్ సి ని సందర్శించి తనిఖీ నిర్వహించిన పశ్చిమ తహసీల్దార్ రిబ్కా రాణి





**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ తహసీల్దార్ రిబ్కా రాణి శుక్రవారం భవానీపురం కరకట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదేశానుసారం తనిఖీలు నిర్వహించారు. రిసెప్షన్ రిజిస్టర్ ను పరిశీలించారు. ల్యాబ్ కార్యకలాపాలు ఆరా తీశారు. మందులపై కాలం చెల్లిన తీరుపై ఆరా తీశారు. పరిశీలించారు. పేషెంట్స్ తో స్వయంగా మాట్లాడి వారివద్ద వద్ద ఫీడ్ బ్యాక్ తీసుకొన్నారు. రోగులు సానుకూలంగా స్పందించారు. ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు తగిన సూచనలు చేశారు. దాంతో డాక్టర్ ని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నిరూపమ మరియు పి హెచ్ సి సిబ్బంది ఆర్ ఐ సిరి వెన్నెల, వీఆర్వో ఝాన్సీ పాల్గొన్నారు.

## కామినేనివారిపాలెం లో భారతమాతకు పూజలు



**చెరుకుపల్లి మండలం జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న దరిమిలా గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లి మండలం ఆరుంభాక పంచాయతీ పరిధిలోని కామినేనివారిపాలెం లో శుక్రవారం భారత మాత పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .. ప్రతి ఒక్కరూ దైవభక్తి తో పాటు దేశభక్తి కలిగి ఉండాలని. జనవరి 26వ తేదీ భారత దేశ ప్రజలందరూ కూడా దేశభక్తిని నింపుకునే రోజుగా పూర్తి స్వాతంత్రం వచ్చి మన రాజ్యాంగాన్ని మనం అమలుపరచుకున్న రోజుగా గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు పడమట వెంకటేశ్వరరావు బొర్రు శ్రీనివాసరావు పీటా శ్రీనివాసరావు నాగరాజు, బొలగాని సాంబశివరావు , సుబ్బారావు, కామినేని బాలకృష్ణ, సుబ్బారావు ,ఈవూరి శ్రీనివాసరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి స్వనిధి రుణాలు పంపిణీ





**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ, యు.సి.డి. విభాగము ఆధ్వర్యంలో సర్కిల్-2 పరిధిలోని జి.యస్.ఆర్.కళ్యాణ మండపం లో శుక్రవారం ప్రధానమంత్రి స్వనిధి రుణాలు పంపిణి కార్యక్రమము ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి కమీషనరు డి.చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూప్రధానమంత్రి వీధి విక్రేతల ఆత్మనిర్భార్ నిధి 2.0 నగరపాలక సంస్థలోని 4620 మంది వీధి వ్యాపారులకురూ. 8.12 కోట్లు రుణాలు అందజేసాం అలాగే 42 మందికి క్రెడిట్ కార్డులు ప్రారంభోత్సవ కార్యక్రముజరిగిందని ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రములో ఎస్టేట్ ఆఫీసరు శ్రీధర్, వి.యం.సి., యస్.బి.ఐ. లబ్బీపేట మేనేజర్ ప్రవీణ్, సి.డి.ఓ.లు జి.జగదేశ్వరి, పి.ఉమామహేశ్వరి దేవి, యం. శ్రీకాంత్, టెక్నికల్ ఎక్స్ పర్ట్ మేరి జ్యోత్స్న,జి.యస్.సుజాత, డి.ఆర్.పి. యస్. రెడ్డి లత, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు టౌన్ వెండింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు లో ఉచిత పశువైద్య శిబిరం



**చేజర్ల జనవరి 23 (వార్తా ప్రభ)** మండలంలోని పాడేరు మరియు బిల్లుపాడు గ్రామా లలో ఉచిత పశు ఆరోగ్య శిబిరములు జరిగినవి .పాడేరు గ్రామమునందు పశు ఆరోగ్య శిబిరము నందు ఉపసంచాలకులు నెల్లూరు డివిజన్ డా.నాగమణి కలువాయి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.గురుజాయంతి ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు గ్రామ సర్పంచ్ బిల్లుపాడు గ్రామ ఉపసర్పంచ్ డా.పి.రాజేష్ పశువైద్య సిబ్బంది సజ్జాద్ శ్రీకాంత్ మల్లికార్జున సహాయకులు పాల్గొన్నారు

# ప్రజాభిప్రాయాలు బుట్టదాఖలు చేసే నియంత్ర మండలి విధానాలు విడనాడాలి!

- కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి!
- 2003 విద్యుత్ నియంత్రణ చట్ట సవరణను వ్యతిరేకించాలి ! ...
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్





**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అనేది స్వతంత్ర వ్యవస్థ గా నడపాల్సిన బాధ్యత విస్మరించి పాలకుల లోపభూయిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే వ్యవస్థగా మారింది 2026 – 2027 ఆర్థిక సంవత్సర ఆదాయ అవసరాల రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ శుక్రవారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళక్షేత్రం లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భముగా భారత కమ్యూనిస్టు పార్టీ, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి కామ్రేడ్ జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ నియంత్రణ మండలి తన స్వయం ప్రతిపత్తిని మరచి పాలకుల నిర్ణయాలను అమలు చేసే ఒక యంత్రాంగంగా మారింది అని ప్రతి సమీక్షా సమావేశం మొక్కుబడిగా నిర్వహిస్తూ ప్రజాభిప్రాయాలను బుట్టదాఖలు చేస్తూ పాలకుల ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేస్తుంది అని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచాము, ట్రూ అప్ చార్జీలు రద్దు చేస్తాము, గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తాము అలాగే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తాము అని ఇచ్చిన హామీలు గుర్తు లేవా ? అని ప్రశ్నించారు ఎన్నికల సమయంలో మన సకల శాఖ మంత్రి లోకేష్ గారు ఒక అడుగు ముందుకేసి స్మార్ట్ మీటర్లను మేము వ్యతిరేకిస్తాము స్మార్టుమీటర్లను ఎవరైనా పెడితే పగలగొట్టండి అని చెపి, నేడు స్మార్ట్ మీటర్లను ప్రజలు, వామపక్షాలు వ్యతిరేకిస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంపైనే కాకుండా ట్రూ అప్ , సర్దుబాటు వంటి వివిధ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని సాధారణ పేద, మధ్య తరగతి ప్రజలపై భారాన్ని మోపే విధానాల్ని వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. మరోపక్క కార్పొరేట్ అనుకూల కేంద్రం లోని మోడీ ప్రభుత్వం 2003 విద్యుత్ నియంత్రణ చట్టాన్ని సవరించి దేశవ్యాప్తముగా ఉన్న విద్యుత్ డిస్కామ్ లను రద్దు చేస్తూ విద్యుత్ వ్యవస్థని ప్రవేటుపరం చేయడానికి కుతంత్రాలు చేస్తున్న తరుణంలో కూటమి నాయకులు చంద్రబాబు , పవన్ కళ్యాణ్ అలాగే ప్రతిపక్షంలో ఉన్న వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి ఈ చట్ట సవరణను వ్యతిరేకించి అడ్డుకోవాల్సిన బాధ్యత గుర్తెరిగి వ్యవహరించాలని సూచించారు. మన రాష్ట్ర పరువును అంతర్జాతీయ స్థాయిలో తీసే విధముగా రాష్ట్ర ప్రభుత్వం షిర్డీ సాయి ఎలక్ట్రానిక్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందాలలో సుమారు 1750 కోట్ల రూపాయలు అవకతవకలు జరిగి అదానీ, అబానీలకు లబ్ది చేకూర్చారని అమెరికాలో సైతం రాష్ట్రము లోని ప్రముఖులపై కేసులు నమోదవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. విద్యుత్ అనేది నేడు ప్రజల మౌలిక అవసరాలలో భాగం అయినా తరుణంలో ప్రజలకు, రైతుల అవసరాలకు అవసరమైన విద్యుత్ అందిచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది అని స్పష్టం చేసారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మెన్ బి.వెంకటరామిరెడ్డి గారికి సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో విద్యుత్ ధరలను నియంత్రిచాలి, ట్రూ అప్ మరియు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, అలాగే విద్యుత్ ఒప్పందాలపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, అప్పరబోతూ రాము, కొట్టు రమణారావు, డి.వి రమణబాబు, తూనం వీరయ్య, ఓర్సు భారతి, సింగ రాజు సాంబ శివ రావు,నగర నాయకులు ఎస్ కే. అలీ, కొండేటి శ్రీనివాసరావు, మూలి శ్రీమన్నారాయణ, రవి కుమార్, చింతాడ పార్వతి, బొర్రా రామకృష్ణ, మేకా దుర్గారావు, ఆకుల ఏసు, గాడి దుర్గారావు, మద్దెల గురునాధం,కే ఆర్ ఆంజనేయులు, మన్యం సుబ్బయ్య, నక్కా రాజ్య లక్ష్మి, దుర్గాసి రమణమ్మ, భాగ్య లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో ప్రభంజనంలా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం, జనవరి 23(వార్తా ప్రభ ప్రతినిధి):** యువనేత మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మైలవరం నియో జకవర్గంలో ప్రభంజనంలా జరిగాయని తెలిపారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్. కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. మదరసా పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం హజరత్ సయ్యద్ షాబుఖారి నిత్య అన్నదాన రంగర్ఖానాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నారా లోకేష్ రాష్ట్రాన్ని ముందుండి అభివృద్ధి పథంలో నడిపించాలని, ఆయన నాయకత్వంలో ప్రజలు సంక్షేమంతో వర్ధిల్లాలని ఆయన ఆయుర?రోగ్యాలతో వర్ధిల్లాలని ఇస్లాం సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా లోకేష్ జన్మదిన వేడుకలు ప్రజలందరూ సంతోషంగా నిర్వహిస్తున్నారని, ఆయన పాలనపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనమని తెలిపారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ నారా లోకేష్ నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా అభివృద్ధి సంక్షేమ పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రెడ్డిగూడెం మండలం సీనియర్ నాయకులు విజయ్ బాబు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

### నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**ఎన్టీఆర్ జిల్లా, జనవరి 23,రెడ్డిగూడెం(వార్తాప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు, వితంతువులకు ప్రేమవిందు(అన్నసంతర్పణ) జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాలరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు నాదెళ్ల చెన్నకేశవరావు , యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు ద్వారా జరిగిన ఈ ప్రేమవిందు కార్యక్రమంలో తెలుగుయువత ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి , టిడిపి రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు చాట్ల చందా , టిడిపి సీనియర్ నాయకులు గోగులమూడి రవీంద్ర రెడ్డి , చాట్ల అచ్చియ్య , వెంపటి రామారావు , చాట్ల అరుణ్ కుమార్ , సగ్గుర్తి దుర్గారావు , అయ్యంకి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాల హితవు




శృతిమించిన కలతలు
తగలబెట్టు జ్వాలలు
ఆదిలో ఆర్పితే
కుదుటపడును మనసులు
చూపిస్తే మమతలు
బలపడును బంధాలు
నేర్పిస్తే విలువలు
బాగుపడును బ్రతుకులు
తప్పకుండా దాతలు
గడిస్తారు కీర్తిని
పంచి పంచి పెడుతారు
పదిమందికి స్ఫూర్తిని
పనికిరాని అలవాట్లు
మ్రానులైతే కష్టము
బ్రతుకులో అగచాట్లు
తెచ్చిపెట్టు నష్టము

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు,సెల్:9966414580

## జనసేన పార్టీ నాయకుల ద్వంద్వ వైఖరి..

### సస్పెండ్ వ్యక్తి అధికారికంగా పార్టీలో కొనసాగడం పై విమర్శలు.






**మచిలీపట్నం జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా జనసేన కార్యకర్తలను, నాయకులు ఆయనను కలిశారు. మచిలీపట్నం జనసేన ముఖ్య నాయకులు పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా కలిశారు. ఐతే పార్టీ నుండి సస్పెండ్ అయిన వ్యక్తి మచిలీపట్నం జనసేన పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి పవన్ కళ్యాణ్ ను కలవడం తీవ్ర దుమారం రేగుతోంది.ఇటీవల పూటుగా మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో విధులు నిర్వర్తిస్తున్న దళిత హోంగార్డ్ పై దాడి కి పాల్పడిన కర్రీ మహేష్ ను పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించారు. అప్పట్లో ఈ ఘటన మీడియా, సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగి జనసేన రాష్ట్ర నాయకులకు చేరింది. దీనిని సీరియస్ గా తీసుకున్న జనసేన పార్టీ అధినేత మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ తో ప్రెస్ మీట్ నిర్వహించి కర్రీ మహేష్ ను జనసేన పార్టీ నుండి సస్పెండ్ చేసి, సభ్యత్వం ను రద్దు చేశారు. అప్పటినుండి పార్టీ కార్యకలాపాలకు దూరం పెట్టారు. పార్టీ నుండి సస్పెండ్ చేసిన కర్రీ మహేష్ ను అనధికారికంగా పార్టీ కార్యకలాపాలకు ఆహ్వానిస్తున్నారు అని తెలుస్తోంది. సస్పెండ్ అయినా సరే ఆయన పార్టీలో క్రియాశీలకంగానే కొనసాగుతున్నాడని ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యానర్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కర్రీ మహేష్ అనధికారికంగా పార్టీలో కొనసాగటం మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలు నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విమర్శలకు బలం చేకూర్చే విధంగా జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను కర్రీ మహేష్ కలవడం తీవ్ర చర్చనీయాంశం గా మారింది. మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులతో కలిసి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలవటం గమనార్హం. జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణకు పార్టీపై పట్టు లేకపోవడం , జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన మాటలను పెద్దగా పట్టించుకోకపోవడంమే సస్పెండ్ ఐన కర్రీ మహేష్ పార్టీ అధినేతను కలిసి ఉండవచ్చని విమర్శలు వినిపిస్తున్నాయి.పోలీస్ హోమ్ గార్డ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని అధికారికంగా పార్టీ నుండి సస్పెండ్ చేసి సభ్యత్వం రద్దు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తెర ముందు ఒక మాట తెర వెనుక మరొక మాట అన్న చందాన జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ నాయకుల పనితీరు తేటతెల్లమవుతుంది. జనసేన పార్టీ అంటే నిబద్ధత, క్రమశిక్షణ గల పార్టీగా పేరు పొందింది. అయితే కృష్ణాజిల్లా జనసేన పార్టీ నాయకుల ద్వంద్వ వైఖరి తో ప్రజలలో జనసేన పార్టీ పై విశ్వాసం సన్నగిల్లుతోంది చెప్పటానికి ఈ ఘటనే ఒక ఉదాహరణ.

## ఆంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



**కలిదిండి జనవరి 23 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ 43వ జన్మదినాన్ని కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్న నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు.ప్రజా దర్బార్ ద్వారా నిత్యం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ పరిష్కారాలు చూపుతున్నారని శ్రీనివాసరావు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహం, కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు, తిరుమాని గోపాలకృష్ణ, కొకా తాతయ్య, కొపనాతి వెంకటేశ్వరరావు, మోకా రామకృష్ణ, దున్నా సత్యనారాయణ, తిరుమల శెట్టిశ్వర పరశురాముడు, కొపనాతి శంకర్, తిరుమణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం.

### ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్



**కూకట్ పల్లి,జనవరి 23(వార్తాప్రభ):** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం శుక్రవారం కూకట్ పల్లి ఐడీఎల్ / రంగదాముని చెరువు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జీవన విధానంలో వచ్చిన మార్పులు, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా గమ్యస్థానానికి చేరుకోవాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. "స్టార్ట్ ఎర్లీ – – గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సురక్షితంగా ప్రయాణం సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారికి బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను కమిషనర్ అభినందించారు. హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, వారిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోన్ డీసీపీ రీతి రాజ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రత్నకుమార్, అదనపు డీసీపీ (ట్రాఫిక్), బాలానగర్ ఏసీపీ, జీహెచ?ంసీ డిప్యూటీ కమిషనర్ (మూసాపేట), మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీసీ డిపో మేనేజర్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చిట్టినగర్లో వందలాది మంది కి అన్నదానం



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం చిట్టినగర్లో వందలాది మంది కి అన్నదానం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్ మాధవ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) తనయులు కేశినేని వెంకట్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతూ తన పుట్టినరోజు నాడు కూడా రాష్ట్రంలో లేకుండా దావోస్ లో పర్యటిస్తూ ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ఉన్నతమైన పెట్టుబడులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను విజయవాడ నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు చిట్టినగర్ సెంటర్లో పేదలకు ఘనంగా అన్నదానం నిర్వహించిన ఆర్ మాధవను అభినందించారు.. ఆర్. మాధవ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి నారా లోకేష్ అన్న చేస్తున్న కృషిని ఆయన చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ ఓర్చుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. నారా లోకేష్ అన్న పేరు వింటుంటే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఇక వాళ్లకు రెడ్ బుక్కు గురించి తలుచుకుంటుంటే నిద్రే పట్టట్లేదని ఎద్దేవ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశినేని వెంకట్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ను స్వేచ్ఛగా వినియోగించాలి.....

### కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విద్యార్థుల ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ.



**మచిలీపట్నం జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగా కృష్ణా విశ్వవిద్యాలయం లో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఒక ఆయుధం అని దానిని స్వేచ్ఛగా వినియోగించాలి అని పేర్కొన్నారు. కుల,మత, ప్రాంత, లింగ వివక్ష లేకుండా ఓటును వినియోగించుకుని దేశ పౌరులుగా తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు విద్యార్థులతో ఓటర్లు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రావణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రాంబాబు, పరీక్షల నియంత్రణ అధికారి డా. వీర బ్రహ్మచారి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. సల్మా, డా. శేషా రెడ్డి, డా. శాంతి కృపా, డా. రవి, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

### మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేసిన అధికారులు, సిబ్బంది

### ప్రజాస్వామ్యానికి ఓటే మూలస్తంభం: డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి



**కొంపల్లి, జనవరి 23, (వార్తాప్రభ) :** తెలంగాణ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ మరియు మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల మేరకు, జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొంపల్లి సర్కిల్–56 కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది అందరూ కలిసి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

**నిష్పక్షపాతంగా ఓటు వేయడం పౌరుల బాధ్యత** ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ఎలాంటి భయం, ప్రలోభం లేదా ఒత్తిడికి లొంగకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డితో పాటు డిప్యూటీ ఇంజనీర్ మెయింటెనెన్స్ డి. విరాట్ రాజ్, ఏఎంసీ శ్రీనివాస్ గౌడ్, ఏఈఈ (ఎస్ డబ్ల్యూ ఎం) కృప, ఏఈఈ (మెయింటెనెన్స్) కీర్తి రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు ఆర్పీలు పాల్గొని జాతీయ ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.

## సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతముల నిర్వహణ

**కామారెడ్డి,జనవరి 23.(వార్తాప్రభ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల సాయిబాబా ఆలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) సలహాదారులు శెనిశెట్టి శ్రీనివాస్ పద్మ దంపతుల ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా 108 పీటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఈరోజు నిర్వహించడం జరిగింది.

## పశువులకు ఉచిత ఆరోగ్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, జనవరి 23(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పశు వుల వైద్యశాలలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించారు. గేదెలకు ,దూడలకు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందును తాగించారు. గొర్రెలకు మరియు మేకలకు బొబ్బ టీకాలు వేశారు.అన్ని పశువులకు టీకాలు వేస్తామని ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని పశువైద్యాధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మునిసిపాలిటీ పరిధిలో ఉన్న పశువులు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశువలలో వచ్చే రోగాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం డి అఫ్సర్, సీనియర్ నాయకులు కరిమికొండ బాలాజీ,ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం హనుమంతరావు ఇబ్రహీంపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ టి శ్రీనివాసరావు కొండపల్లి పసుపు వైద్యాధికారి డాక్టర్ స్వాతి, అయ్యప్ప సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా మంత్రి లోకేష్ గారి జన్మదిన వేడుకలు.





**ఇబ్రహీంపట్నం, జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్న ఎన్టీఆర్ గారి ఆశయాలు పుణికి పుచ్చుకుని, దార్శనికులు సీఎం చంద్రబాబు గారి అడుగుజాడల్లో నడుస్తూ ఏపీ సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న తెలుగు ప్రజల ఆశాదీపం మంత్రి నారా లోకేష్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు.ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. భారీ కేకును కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో ప్రభంజనం సృష్టించి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి లోకేష్ వారి సమస్యల పరిష్కార దిశగా పాలనలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింప చేయటంతో పాటు, తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చుదిద్దుతున్నారని అన్నారు.విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి అని భావించి, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖలో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను పేదలకు చేర్చారని అన్నారు.రాష్టానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చి ఇక్కడ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారన్నారు. దక్షిణ భారతదేశంలోనే సమర్ధవంతమైన నాయకునిగా లోకేష్ ప్రసిద్ధి చెందుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం: ఎమ్మెల్సీ

**వార్తప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా.**



**ఎల్బీనగర్/వార్తప్రభ( జనవరి23):**ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా శుక్రవారం తన కార్యాలయంలో నూతన సంవత్సరం 2026 వార్తాప్రభ క్యాలెండర్?ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ ప్రజాసమస్యల పరిష్కారంలో మీడియా ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా వాస్తవాలు, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ వార్తాప్రభ ముందుంటోందని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ విభిరుషి, మయువ నాయకులు బొగ్గారాపు వరుణ్ ,లయన్ డాక్టర్ బి.విజయ్ రంగ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జీ లాబొరేటరీస్ వారు నూతన డైరీని అందజేస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల "బోనస్"పై పీటముడి!!

- చట్టం చెబుతున్నా అమలు చేయకపోవడం అన్యాయం
- ఎన్.హెచ్. సెలవుల కోత దుర్మార్గం
- అందరికీ సమాన న్యాయం చేయాలి
- కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాల్సిందే
- ఎస్.సి.ఆర్.ఎం.సి.డబ్ల్యు.యు. నాయకులు కన్నూరి సతీష్ కుమార్




**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)**సికింద్రాబాద్ రైల్వే సీనియర్ డి.ఎం.ఇ కె. రవీంద్రనాథ్‌ను శుక్రవారం కలిసి రైల్వేలోని అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు బోనస్, అలవెన్సులు వెంటనే చెల్లించాలని ఎస్.సి.ఆర్.ఎం.సి.డబ్ల్యు.యు. అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం సి అండ్ డబ్ల్యూ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు బోనస్‌తో పాటు నేషనల్ హాలిడేస్ వర్తింపజేయాలని గతంలో అనేకమార్లు కోరినా, కేవలం కొన్ని విభాగాలకే బోనస్ ఇచ్చి మిగిలిన వారిని విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు. బోనస్ చెల్లింపు సవరణ చట్టం 2015 ప్రకారం ప్రతి కార్మికుడికి బోనస్ అందాల్సిందేనని, దశాబ్ద కాలంగా ఎన్.హెచ్. అమలు చేయకపోవడం కార్మిక వ్యతిరేక విధానమని ఆయన మండిపడ్డారు. దీనిపై సీనియర్ డిఎంఎ స్పందిస్తూ, బోనస్ చెల్లింపులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని, ఈ అంశం ప్రస్తుతం రైల్వే బోర్డు పరిశీలనలో ఉందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం తమ యూనియన్ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

# అమర రాజా ఆధ్వర్యంలో 'ఎ అర్ బడ్డీ వెల్నెస్ రన్ 2026' విజయవంతం





**తిరుపతి జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఉద్యోగుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి తమ దృఢమైన నిబద్ధతను మరింత బలపరుస్తూ, అమర రాజా గ్రూప్ తన ప్లాంట్ లొకేషన్స్ అయిన తిరుపతి, తెనేపల్లి మరియు నునెగుండ్లపల్లి క్యాంపస్‌లలో 'ఎ అర్ బడ్డీ వెల్నెస్ రన్ 2026' కార్యక్రమాన్ని ఘనంగా మరియు విజయవంతంగా నిర్వహించింది."ఆరోగ్యం మన గొప్ప సంపద" అనే ఆలోచనను ప్రతిబింబిస్తూ, "నా ఆరోగ్యం -- నా బాధ్యత" అనే మార్గదర్శక థీమ్?తో ఈ వెల్నెస్ రన్?ను నిర్వహించారు.మూడవ వరుస సంవత్సరంగా నిర్వహించబడుతున్న ఈ వెల్నెస్ రన్, ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వం మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో 3 కిలోమీటర్లు మరియు 5 కిలోమీటర్ల రన్ విభాగాలు ఉండగా, మూడు క్యాంపస్?ల నుంచి 3,000 మందికి పైగా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రశాంత్ తివారి --చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్, బాలాజీ జి -- చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, శ్రీనివాసరావు ఎం -- హెడ్, ఐ ఎస్ బి యు ఆపరేషన్స్, శ్రీరామ్ వై -- బిజినెస్ హెడ్, గల్లా ఫుడ్స్, రమణ కుమార్ సి.వి -- ఎస్ బి యు హెడ్, ఇంజినీరింగ్ ఢ ఆటోమేషన్, సతీష్ కుమార్ జి -- బిజినెస్ ఫైనాన్స్ హెడ్, మునీశ్వర నాయుడు బి -- అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, ఎస్ బి యు ఆపరేషన్స్, శేఖర్ జె -- అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, నళిని కుమార్ కె -- హెడ్, షేర్డ్ సర్వీసెస్, శ్రీదేవి జి -- లీడ్, వెల్నెస్ ఢ వెల్?బీయింగ్ పాల్గొని వారి చేతుల మీదుగా మూడు క్యాంపస్?లలోనూ పరుగు కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. పాల్గొన్న ఉద్యోగులు ఈ కార్యక్రమం తమకు ఆరోగ్యకర జీవన అలవాట్లను నిరంతరం కొనసాగించేందుకు మరింత ప్రేరణనిచ్చిందని పేర్కొన్నారు. అలాగే, ఏర్పడిన చురుకైన, సమగ్ర మరియు సానుకూల వాతావరణాన్ని వారు విశేషంగా ప్రశంసించారు. విస్తృత స్థాయిలో లభించిన స్పందనతో, 'ఎ అర్ బడ్డీ వెల్నెస్ రన్ 2026' ఘన విజయాన్ని సాధించడమే కాకుండా, రోజువారీ జీవితంలో వెల్నెస్‌ను అనుసంధానించాలనే అమర రాజా గ్రూప్ నిరంతర ప్రయత్నాలకు మరింత బలం చేకూర్చింది.

# ఏపీ అభివృద్ధి అనే పుస్తకంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేశ్'

- మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు
- భారీ కేక్ కట్ చేసి మంత్రి లోకేశ్?కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంపుల ఏర్పాటు
- మెడికల్ క్యాంపులో 350 యూనిట్ల రక్తం దానం, 500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అనే పుస్తకంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేశ్' అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదానం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన శిభిరాలు నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర రక్తదానం చేసిన వారిని అభినందించారు. పండ్ల రసం అందించి ధృవీకరణ పత్రాలు అందించారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో సుమారు 2000 మంది పాల్గొన్నారు. 350 మంది రక్తదానం చేశారు. ఒక రోజులో ఇంత మంది రక్తదానం చేయడం ద్వారా జిల్లాలో రికార్డు సృష్టించాలని మంత్రి పేర్కొన్నారు. మెడికల్ క్యాంపులో పరీక్షలు అనంతరం 500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కేంద్రాల్లో భోజనం వడ్డించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రక్తదానాలు, అన్నదానాలు, మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏకైక కారణం నారా లోకేశ్ రాష్ట్రం కోసం పడుతున్న కష్టమేనన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకుని, ప్రపంచ బ్యాంకులో పని చేసి ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చారు. తాత, తండ్రి స్ఫూర్తితో ప్రజల కోసం పని చేయాలని వస్తే.. ఎన్నో రకాలుగా అవమానించారు. మాట్లాడితే హేళన చేశారు. బాడీ షేమింగ్ చేశారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అన్నింటినీ తట్టుకుని తనను తాను నిరూపించుకున్నారు. పాదయాత్రతో ప్రజా నాయకుడిగా ఎదిగారు. పాదయాత్రలో ఎన్నో అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ పంటి బిగువున భరించి పట్టువదలని విక్రమార్కునిలా ప్రతి ఒక్కరిని కలిశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత క్షణం కూడా తీరిక లేకుండా గడుపుతున్నారు. ఒక్క జూమ్ మీటింగుతో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అర్సెల్ మిట్టల్ పరిశ్రమను ఏపీకి తీసుకొచ్చారు. అనేక దేశాలు పోటీ పడినా ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ డేటా సెంటర్?ను ఏపీకి రప్పించారు. ఇప్పుడు కూడా దావోస్?లో మైనస్ 6 డిగ్రీల చలిలో రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం కోసం శ్రమిస్తున్నారు. రాష్ట్రం కోసం నారా లోకేశ్ పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించి ఈ స్థాయిలో పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆశీర్వాదాలు అందిస్తున్నారు. నెల రోజుల క్రితం వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల పేరుతో వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ మూగజీవాలను నరికి రాక్షసుల్లా రక్తాభిషేకాలు చేసుకున్నారు. నిండు గర్భిణిని కడుపులో తన్నారు. ఇళ్లపై దాడులకు తెగబడ్డారు. కానీ నేడు ప్రజలకు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సేవ చేసే వారికి.. రాక్షసానందం పొందేవారికి తేడా ఇక్కడే స్పష్టంగా తెలుస్తోందన్నారు.

**పాదయాత్ర కాదు.. పొర్లు దండాలు చేసినా జనం జగన్‌రెడ్డిని నమ్మరు**

ఐదేళ్లు అరాచకాలు చేసి, అకృత్యాలకు పాల్పడిన వైసీపీ నేతలు ఇప్పుడు నాయకత్వాన్ని నిలబెట్టుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. వైసీపీ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకత్వానికే నమ్మకం లేదు. వారి అరాచకాలను ప్రజలు గుర్తించి అథ:పాతాళానికి తొక్కేశారు. వైసీపీ భవిష్యత్ అంధకారంగా మారిపోయింది. అందుకే పాదయాత్ర పేరుతో చిరు దీపం వెలిగించేందుకు జగన్ రెడ్డి అవస్థలు పడుతున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి లేనిపోని అభాండాలు వేస్తున్నాడు. చివరికి సిగ్గులేకుండా క్రెడిట్ చోరీకి నానా గడ్డి కరుస్తున్నారు. ఒకప్పుడు ట్రాక్టర్లతో దున్నేయాలి, ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్ అవసరమా అన్న జగన్ రెడ్డి.. ఇప్పుడు భోగాపురం క్రెడిట్ తనదే అంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తన ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా జగన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. భూముల రీ సర్వే పేరుతో కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూముల దోపిడీకి కుట్ర చేశాడు. తాతల నుండి వచ్చిన ఆస్తి పత్రాలపై కూడా సిగ్గులేకుండా తన బొమ్మలేసుకున్నాడు. సర్వే రాళ్లపై తన బొమ్మలు పేరుతో రూ.750 కోట్లు దోపిడీ చేశాడు. సర్వే పేరుతో దోచుకున్నారు. పిల్లలు తినే తిండిపై, స్కూల్ బెల్టులు, పుస్తకాలపై చివరికి కోడిగుడ్లపై కూడా తన బొమ్మలేసుకున్నాడు. నేడు ఏ ప్రభుత్వ పథకమైనా.. ప్రభుత్వ రాజముద్రతో అందిస్తున్నాం. అది కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు అనే కనీస జ్ఞానం లేకపోతే ఎలా? అసెంబ్లీకి రాకుండా దొంగ సంతకాలు పెట్టి జీతాలు తీసుకోవడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలి. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని అనే కనీస ఇంగితం లేని వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పటికైనా జగన్ రెడ్డి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే 11 సీట్లు కూడా గల్లంతవ్వడం తథ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరందకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, మచిలీపట్నం మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్ , టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి , మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు , మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ గారు, లంకె నారాయణ ప్రసాద్ , కొక్కిలిగడ్డ నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేజెర్ల లో ఘనంగా మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు

**అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిడిపి నాయకులు**

**చేజర్ల జనవరి 23 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు కిమ్స్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో శుక్రవారం



మండల కేంద్రమైన చేజర్లలో రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం బస్టాండ్ సెంటర్ ఆవరణంలో బారీ కేక్ కట్ చేసి స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేసిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రావి పెంచల రెడ్డి సొసైటీ అధ్యక్షుడు భూదళ్ళ వీర రాఘవ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నరసా రెడ్డి ఆర్య వైశ్య నాయకులు పువ్వాడి శ్రీనివాసులు దేవతి సుబ్బారావు దేవతి రమేష్ బొగ్గవరపు సుధాకర్ శివాపురం సత్య బీసీ నాయకులు రంపాటి పుల్లయ్య బొరిగర్ల రాధాకృష్ణ మాదాల జనార్ధన్ నాయుడు శేషయ్య నాయుడు ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ దావూద్ షేక్ మస్తాన్ షరీఫ్ సయ్యద్ ఇస్మాయిల్ మరియు టిడిపి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వైభవంగా వసంత పంచమి వేడుకలు

**సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన పాఠశాల యాజమాన్యం**







**కుత్బుల్లాపూర్, జనవరి 23, (వార్తాప్రభ) :**జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నందా నగర్ గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు** పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం కలిసి సరస్వతి అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. అనంతరం, నూతనంగా పాఠశాలలో చేరబోయే చిన్నారులకు ఉపాధ్యాయులు శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**జీడిమెట్ల జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేసిన అధికారులు**

**విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు.. భారీగా తరలివచ్చిన యువత**





**కుత్బుల్లాపూర్, జనవరి 23, (వార్తాప్రభ) :**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ (045) అసెంబ్లీ నియోజకవర్గంలో అధికారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు పలుచోట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

**జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రతిజ్ఞ** జీడిమెట్ల సర్కిల్–25 (సర్కిల్–55 ఆఫీస్) లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

**పాఠశాలల్లో అవగాహన – డ్రాయింగ్ పోటీలు** వెంకటేశ్వర నగర్‌లోని సత్యజ్ఞాన ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ చిత్రలేఖనం ద్వారా ఓటు హక్కు విశిష్టతను చాటిచెప్పారు.

**రాయల్ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు** నియోజకవర్గంలోని రాయల్ డిగ్రీ కళాశాల లో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యువ ఓటర్లు తమ అభిప్రాయాలను వ్యాసాల రూపంలో పంచుకున్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఓటు హక్కు నమోదు చేసుకోవడంలో యువత ముందుండాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎన్నికల విభాగం సిబ్బంది, పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎం స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు రు.8.12 కోట్ల రుణాలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ జనవరి 23: (వార్తా ప్రభ ప్రతినిధి)** వీధి వ్యాపారులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో రూపొందించిన పీఎం స్వానిధి స్కీం కింద విజయవాడ నగరంలోని 4,620 మంది వీధి వ్యాపారులకు 8.12 కోట్ల రూపాయల రుణాలను నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు గతంలో నగరవ్యాప్తంగా సర్వే చేసిన వీధి వ్యాపారులకు ఈ రుణాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఎంసి ఇంచార్జ్ కమిషనర్ చంద్రశేఖర్, విఎంసి ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లబ్బీపేట బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, యు సి డి టెక్నికల్ ఎక్స్ పర్ట్స్ సుజాత, జోత్స్న రాణి, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ ఎల్ వి మారుతీ రావు, వై. కృష్ణ, పి. మల్లేశ్వరి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సి.హెచ్.ఎల్.వి. మారుతీ రావు మాట్లాడుతూ వీధి వ్యాపారులకు మరిన్ని సదుపాయాలను అధికార యంత్రాంగం కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. వీధి వ్యాపారులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

● పార్టీ శ్రేణులతో కలిసి లోకేశ్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్రం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ యువగళంతో ప్రజల్లో చైతన్యం నింపారని, రాష్ట్ర భవిష్యత్ సుభిక్షంగా ఉండాలంటే ప్రజలకు అండగా లోకేష్ ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలోని టిడిపి శ్రేణులకు పండగ రోజన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా, అద్భుతమైన విజన్ తో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్న లోకేష్ కృషి ఫలితంగా రాష్ట్రంలో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలకు టెక్నాలజీ చేరువ చేయడమే కాకుండా, లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో లోకేష్ జయప్రదంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ మండల, నందివాడ మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ సుధారాణి, గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు, వేశపోగు ఇమ్మానుయేలు, కంచెర్ల సుధాకర్, సయ్యద్ జబీన్, సిరిపురపు తులసీరాణి, ముళ్ళపూడి రమేష్ చౌదరి, కిలారపు రంగప్రసాద్, షేక్ ఇబ్రహీం, మేరుగుమాల బ్రహ్మయ్య, డేవిడ్, వంగపండు ఆదినారాయణ, గొర్ల శ్రీలక్ష్మి, నిరంజన్, అడుసుమిల్లి శ్రీనివాస్, కోడూరి ప్రభు, తెలుగు, మహిళలు తెలుగు యువత, టిడిపి అనుబంద విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**టీమ్ లోకేష్ నారా గుడివాడ ఆధ్వర్యంలో..** కుప్పం ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ 43వ జన్మదినం సందర్భంగా టీం లోకేష్ నారా మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జి వేగే వెంకట తరుణ్ సహకారంతో డిఎస్సి సొసైటీ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు మరియు చిన్న పిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి కేకతో పాటు ఉచితంగా భోజనం కూడ అందించడం జరిగింది.

# దిగ్విజయంగా ముగిసిన నేషనల్ స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలు

● విజేతగా నిలిచిన హర్యాన.. రన్నర్‌గా హిమాచల్ ప్రదేశ్.. ఫైనల్ పోటీలకు వేలాదిగా హాజరైన.. ప్రేక్షకులు, విద్యార్థులు





**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 బాలికల జాతీయ కబడ్డీ పోటీలు జయప్రదంగా ముగిసాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీల్లో.. హిమాచల్ ప్రదేశ్ జట్టుపై, హర్యానా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో, నిలవగా హర్యానా ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. మూడు, నాలుగు స్థానాలకు జరిగిన పోటీల్లో తమిళనాడు జట్టుపై మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని.. ఫైనల్ పోటీలను విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని ప్రారంభించారు. ఫైనల్ పోటీలను తిలకించేందుకు వేలాదిగా ప్రేక్షకులు, హాజరయ్యారు. ప్రేక్షకులతో కలిసి ఎమ్మెల్యే రాము -సుఖద దంపతులు, పట్టణ ప్రముఖులు క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని చిన్ని మాట్లాడుతూ.. గుడివాడ మీద ప్రేమ ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అయితే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా చూపించారని కొనియాడారు. నేషనల్ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, చక్కటి ఆతిథ్యం ఇచ్చిన ఎమ్మెల్యే రాము, నిర్వాహకులను ఎంపీ చిన్ని అభినందించారు. ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు స్టేడియంలో క్రీడల అభివృద్ధికి, గుడివాడలో ఆరు ఎకరాల్లో క్రికెట్ పిచ్ ఏర్పాటుకు చేస్తామని ఎంపీ చిన్ని హామీ ఇచ్చారు. అనంతరం ఫెడరేషన్ పెద్దలు, కోచ్ లు, స్పోర్ట్స్ కమిటీల పెద్దలు, సీనియర్ క్రీడాకారులను ఎమ్మెల్యే రాము సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ కన్వీనర్ సజ్జా బర్నబాస్, గుడివాడ మండల, నందివాడ మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, కిలారపు రంగ ప్రసాద్, ఏపీ క్రీడా శాఖ, స్కూల్ గేమ్ ఫెడరేషన్ పెద్దలు, విద్యాశాఖ అధికారులు, వేలాదిగా ప్రేక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** పాటిమీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము సిఫార్సుల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం నియామకం జరిగిన క్రమంలో శుక్రవారం ఉదయము దేవస్థాన ప్రాంగణంలో దేవాదాయ శాఖ గుడివాడ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్, కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ల సమక్షంలో శ్రీ స్వామి వారి సాక్షిగా ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు రహస్య గోపనము నిర్వహించి ఉన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు) ధర్మకర్తలుగా నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు, పి రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గుడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు, చందు శ్రీనివాస్ బుజ్జి, వేదాంతం అప్పలాచార్యులు ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం నిర్వహించి యున్నారు. దేవాదాయ శాఖ తరపున ధర్మకర్తల మండల సభ్యులకు శ్రీ స్వామివారి శేష వస్త్రము పూలమాలలతో సత్కరించి సాదరముగా దేవస్థాన కార్యాలయం నందు గల ధర్మకర్తల మండల సమావేశం మందిరంలోనికి మేళతాళములతో వేద మంత్రోచ్చరణ ద్వారా ఆహ్వానించుట జరిగింది. చివరగా తనిఖీదారు మరియు కార్యనిర్వహణాధికారి మరి గోస్ట్ సభ్యులు ధర్మకర్తల మండలి నూతన సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

## గుడివాడ పురపాలక సంఘం పరిధిలో పీ.ఎం స్వానిధి 2.0 రుణమేళా !

● వీధి వ్యాపారస్తుల ఆర్థిక స్వావలంబనకు ఇది మరో ముఖ్యమైన అడుగు..



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘం పరిధిలో గల వీధి వ్యాపారస్తుల వ్యాపార అభివృద్ధి లక్ష్యంగా ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ఉత్సాహ్, సమాన్, స్వాభిమాన్ కార్యక్రమంలో భాగంగా పీ.ఎం. స్వానిధి 2.0 రుణ మేళా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పీ.ఎం. స్వానిధి మూడవ రుణం పొందిన లబ్దిదారులకు క్రెడిట్ కార్డుల లాంచింగ్ డే నిర్వహించి, కెనరా బ్యాంకులో రుణాలు గ్రౌండింగ్ అయిన లబ్ధిదారులకు చీఫ్ మేనేజర్ చేతుల మీదుగా చెక్కులు మరియు క్రెడిట్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే రెండవసారి పీ.ఎం. స్వానిధి రుణం తీసుకొని పూర్తిగా చెల్లించిన 5 మంది వీధి వ్యాపారస్తులకు క్రెడిట్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మెప్మా అధికారులు సిఎంఎం సిఓలు ఓబిలు ఆర్‌పిలు వీధి వ్యాపారస్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పల్లెపాలెం హైస్కూల్ నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి కార్యక్రమం...



**కృత్తివెన్ను,జనవరి 23 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు ,సాయుధ పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నేతాజీ సాయుధ పోరాటశీ ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్ట వచ్చునని నమ్మి,దానిని ఆచరణలో పెట్టిన గొప్ప పోరాట యోధుడు అని,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీ స్థాపించినారని అన్నారు.ఆంగ్లేయులు ఈయనను 11 సార్లు కారాగారంలో నిర్బంధించినారని, తరువాత రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ,రష్యా దేశాలలో పర్యటించి జపాన్ అందించిన సైనిక,ఆర్థిక,దౌత్య సహకారం తో సింగపూర్ లో అజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేశారు.భయమెరుగని నాయకత్వానికి,అచంచల దేశ భక్తికి,ధైర్య సాహసాలకు,నాయకత్వ పటిమకు అసలైన ప్రతీక గా నిలిచే నేతాజీ భావి తరాలకు స్ఫూర్తి అని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్ , మురళీ కృష్ణ, ప్రభ, రేఖ, దుర్గా జ్యోతి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేద్దాం-డి.జోజి కటాక్షం

● జి.కొండూరు వెలుగు కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై 100 రోజులు జాతీయ ప్రచార కార్యక్రమం



**జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేద్దామని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టుపరిధిలోని జి.కొండూరు సెక్టర్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం పేర్కొన్నారు.బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాం. ముందుగా సెక్టార్ సూపర్వైజర్ జోజి కటాక్షం బాల్య వివాహాల నిర్మూలనపై డ్వాక్రా సంఘాల మహిళలు, వి ఓ ఏ ల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల ను అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని చట్టాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.బాల్య వివాహాలకు పాల్పడితే శిక్షార్హులు అవుతారని వెల్లడించారు. బాల్య వివాహాలు నిర్మూలించేందుకు విద్యను ప్రోత్సహించడం, సామాజిక చైతన్యం, ఆర్థిక సహాయం, కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరం అన్నారు.దీనివల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు రక్షణ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు బి.వాణి, పి.విష్ణు చందన,యమ్.మేరి తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెన్నులో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు..



**కృత్తివెన్ను,జనవరి 23 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం, కృత్తివెన్ను టిడిపి కార్యాలయం నందు శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మాత్యులు, యువ నేత నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం కృత్తివెన్ను టిడిపి అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృత్తివెన్ను టిడిపి కార్యాలయం నందు కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చిన పాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృతవెన్ను టిడిపి మండల అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్నా, ప్రధాన కార్యదర్శి యాదశిరెడ్డి కొండ , కృత్తివెన్ను దేవస్థానం చైర్మన్ చేకూరి వెంకట్రావు, మండల మహిళా అధ్యక్షురాలు మహాలక్ష్మి, మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు లోకేష్ అభిమానులు పాల్గొన్నారు...

## ఘనంగా నేతాజీ 126వ జయంతి వేడుకలు



**నందిగామ,జనవరి 23 (వార్తాప్రభ) :** ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మాత స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక నేతాజీ నగర్ లోనీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ ప్రిన్సిపల్ జడ్జి షేక్ రియాజ్ మరియు కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్ర నాథ్ మరియు సీనియర్ న్యాయవాది బండారు సుధాకర్ రావు మరియు మరొక సీనియర్ న్యాయవాది మన్యం నారాయణ రావు,మాజీ పి పి మట్ట ప్రసాద్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు మొదలగువారు నేతాజీ 126వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ విగ్రహ కమిటీ చైర్మన్ దాదా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రసూల్, యువ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా, ఎల్ ఎల్ బి షేక్ ఆజాద్,హనుమంతరావు సింగ్,కోటేశ్వరరావు,కోటి మధు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా కాన్మోల్ హైస్కూల్లో ప్రత్యేక పూజలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** వసంత పంచమి పర్వదినం సందర్భంగా శుక్రవారం బాపులపాడు మండలం కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో రిటైర్డ్ ఉద్యోగి,లయన్ కళ్ళేపల్లి నారాయణరావు, లక్ష్మీ ఆధ్వర్యంలో వారు గతంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోధ్యాయులు ఎం. పద్మజ, కానుమోలు మాజీ సర్పంచ్లులు చింతల వెంకట శివ అప్పారావు, దన్నే దుర్గారావు, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, మోగంటి వేంకటేశ్వరరావు ( కొండ ) అంబళ్ళ వెంకట రంగారావు,ఎన్ వి ఎస్ గంగాధరరావు, సుంకర సాంబశివరావు,, తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సరస్వతి దేవి కి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.

## నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి కేక్‌ను కట్ చేసిన తంగిరాల సౌమ్య నారా లోకేష్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఐటీ, విద్యాశాఖల్లో సంస్కరణలు చేపడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## శ్రీ పంచమి సందర్భముగా ప్రత్యేక పూజలు



**నందిగామ,జనవరి 23 (వార్తాప్రభ) :** పల్లగిరి గట్టుపై త్రిశక్తి నిలయంలో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక సరస్వతి పూజ, సామూహిక అక్షర అభ్యాసములు ప్రధాన అర్చకులు రాజేష్ శర్మ నిర్వహించటము జరుగినది. ప్రత్యేకముగా పబ్లిక్ పరీక్షలు వ్రాస్తున్నటువంటి 10 వ తరగతి,ఇంటర్,డిగ్రీ మరియు ఇతర పోటీ పరీక్షలు రాస్తున్న, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థిని విద్యార్థుల పేరు మీద గోత్ర నామములతో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక సరస్వతి పూజ అర్చక స్వామి నిర్వహించారు. అనంతరం 90 మంది విద్యార్థిని విద్యార్థులకు పూజ చేసిన పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసారు. ఆలయ కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్, కొప్పు హనుమంతరావు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## జీవజంతు కళ్యాణ దివస్



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా వసంత పంచమి సందర్భంగా జీవజంతు కళ్యాణ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జంతు సంక్షేమం మీద వ్యాసరచన పోటీలు వేలేరు జవహర్ నవోదయ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు 49 మంది అబ్బాయిలు 34 మంది అమ్మాయిలు మొత్తం 83 మంది పాల్గొన్నారు స్కూలు విద్యార్థులకు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ ప్రమీల రాణి రేబిస్ వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, రేమల్లె పశువైద్యులు డాక్టర్ సుధారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తమరాల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు



**రౌతులపూడి,జనవరి 23 (వార్తాప్రభ) :** ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు ను మండల నాయకులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ములగపూడి గ్రామంలో కేకు కట్ చేసి పుట్టిన రోజు జరిపారు.ఈ వేడుకలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ పంచమి సందర్భంగా శుక్రవారం ఉదయం భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ తరపున శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో సరస్వతి దేవి అనుగ్రహం అందరి పై ఉండాలి అని పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం 108 పుస్తకాలు.. పెన్నులు.. పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరుమల శెట్టి హారిక, సెక్రెటరీ ఆదిరాజు వెంకటేశ్వర రావు బివివిఆర్ ప్రసాద్, వై విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :

# అగ్నిజ్వాల లాంటి దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ - బి బి ఏ అధ్యక్షులు ఏకే భాష



**విజయవాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ లో ఆయన ఆచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏకే భాష మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి మనకి ఎంతో ఆదర్శనీయమని భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, అగ్నిజ్వాలల వంటి దేశభక్తుడు, అజేయ సంకల్పశక్తి కలిగిన మహావ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి స్మరించుకోవడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది మాజీ అధ్యక్షులు సిహెచ్ శ్రీపతి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ఆయనలో దేశభక్తి, త్యాగబుద్ధి స్పష్టంగా కనిపించేవని ఇండియన్ సివిల్ సర్వీసెస్ (ఐసిఎస్) వంటి అత్యున్నత ఉద్యోగాన్ని సంపాదించినప్పటికీ, "దేశానికి సేవ చేయడమే నా ధ్యేయం" అంటూ ఆ ఉద్యోగాన్ని వదిలి స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారని, ఆయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ (ఐ.ఎన్.ఐ.) భారత చరిత్రలో ఓ అపూర్వ అధ్యాయం అని, "నాకు రక్తం ఇవ్వండి -- మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే ఆయన నినాదం భారత యువతలో అగ్ని జ్వాలలు రగిలించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవిదేశాల్లో తిరిగి భారత స్వాతంత్ర్యానికి మద్దతు కూడగట్టిన నేతాజీ, నిజమైన దేశభక్తికి ప్రతీకగా నిలిచారని, ఆయన జీవితమంతా త్యాగం, ధైర్యం, నాయకత్వానికి ఉదాహరణ అని, నేతాజీ ఆశించిన స్వతంత్ర, సమర్థవంతమైన, న్యాయమైన భారతదేశాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కె.వి రంగారావు, గవర్నింగ్ బాడీ, సీనియర్ న్యాయవాదులైనటువంటి గురునాథం, పిల్లా రవి, ఝాన్సీ, మాజీ మహిళా కార్యదర్శి వి పద్మజా మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఆ మహానాయకుడికి ఘనంగా నివాళులర్పించారు.

# రక్తదానంతో అపాయంలో ఉన్న వారి ప్రాణాలు రక్షించవచ్చు-ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

● మైలవరంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**మైలవరం,జనవరి 23 (వార్తాప్రభ) :** రక్తదానంతో అపాయంలో ఉన్న వారి ప్రాణాలు రక్షించవచ్చు అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి, ఏపీ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుక లు మైలవరం పట్టణంలో టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. యువకులు అధికసంఖ్యలో రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహాదేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జల్లి కృష్ణను ఎమ్మెల్యే పరామర్శిం చారు.

**ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే:** స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన లోకేష్ పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొని కేకును కట్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఏపీ ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి నారా లోకేష్ సర్వశక్తులు ఒడ్డిస్తు న్నారని అన్నారు. తాతకు తగిన మనుమడిగా, తండ్రికి తగిన తనయుడిగా లోకేష్ పాలనలో టెక్నాలజీతో నూతన ఒరవడికి శ్రీకారం చూట్టార ని పేర్కొన్నారు. విద్యారంగంలో కూడా ఆయన ఆలోచనలు పేదల బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయన్నారు. ప్రజా అవసరార్థం టీడీపీ నాయకులు వేముల బాబు ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చందాపురంలో విలేజ్ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 23 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చందాపురం గ్రామంలో శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన విలేజ్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకుస్థాపన నిర్వహించిన తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విలేజ్ హెల్త్ సెంటర్ ప్రారంభంతో చందాపురం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సకాలంలో ప్రాథమిక వైద్యం అందుబాటులోకి రానుందని ఆమె అన్నారు. గ్రామీణ ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, వివిధ హోదాల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి లో విత్తన శుద్ధి అవశ్యం-కె.సిహెచ్ సూరిబాబు

## కుంటముక్కలలో పొలం పిలుస్తోంది





**జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** వరి పంటలో 'విత్తన శుద్ధి" అవశ్యమని స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్ సూరిబాబు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలం లోని కుంటముక్కల గ్రామంలో శుక్రవారం సూరిబాబు రైతులతో కలిసి వరి పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు. ఒక కిలో వరి విత్తనానికి 10 గ్రాముల సూడోమోనాస్ మందును కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. రైతు సోదరులు ఎరువులు, పురుగు మందులు అవసరం మేరకే వాడాలని మరియు నానో యూరియు, నానో డి ఏ పి మరియు వేపనూనె ను ఎక్కునగా వాడుకోవాలని రైతులకు సూచిం చారు. పంట వేసిన ప్రతి ఒక్క రైతు కూడా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేసేందుకు వచ్చే ముందు మెసేజ్ పంపిస్తారని, అలాగే పంట నమోదు తర్వాత కూడా మెసేజ్ వస్తుందని తెలిపారు. రైతులు వారి పంట నమోదు వివరాలు స్వయంగా పరిశీలించుకొని ధృవీకరించుకో వచ్చు అని, ఏమైనా అభ్యంతరా లు ఉంటే గ్రీవెన్సె పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్130 వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దాయి కుంట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో , స్వతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌస్ వ్యవస్థాపకుడు,జై హింద్ నినాద కర్త,సుభాష్ చంద్ర బోస్ చిత్ర పటానికి పూల మాల వేసే శుక్రవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. భారత స్వతంత్ర దినోత్సవ వీరులలో సుభాష్ చంద్రబోస్ కు ఒక ప్రత్యేక అధ్యాయం ఉందని బలమైన సైనిక వ్యవస్థ ద్వారానే ఇంగ్లాండ్ను ఎదిరించి స్వాతంత్రం సాధించగలం అని నమ్మిన గొప్ప దీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని నేటి విద్యార్థులు ఆయన జీవితం నుంచి దేశభక్తి, ధైర్యం, త్యాగం, లక్ష సాధన కోసం గట్టి పట్టుదలను కలిగి ఉండి నాయకత్వ లక్షణాలు ద్వారా స్వాతంత్రం సాధించగలమని నమ్మిన మహనీయుడు నేతాజీ అని విద్యార్థులకు వివరించారు. భారతదేశ స్వతంత్రం కోసం పోరాట సందర్భంగా భారతీయ యువతకు నాకు రక్తం ఇవ్వండి మీకు స్వతంత్రం ఇస్తాను అని పిలుపునిచ్చి ఎందరినో భారత జాతీయ సైన్యంలో చేర్చుకొని, బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేసిన గొప్ప దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే నవ్య, పి నాగేంద్ర రావు, జె పద్మ యు శివ నాగరాజు,బి జాన్సన్, టి టి భాస్కర్,ఏ అనురాధ, పి డేనియల్, బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య పరీక్షలను తనిఖీ చేసిన సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్



**కాకినాడ రూరల్,జనవరి 23 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం పరీక్షలు జరిగే తీరును దూరవిద్య పరీక్షల సమన్వయకర్త ఆచార్య డి.రామచంద్రన్ శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఆయన జిల్లా కాకినాడలోని విలియమ్స్ కళాశాల, ఆదర్శ కళాశాలతో పాటు పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షలు జరిగే తీరును పరిశీలించారు. ప్రతిరోజు పరీక్షల నిర్వహణ, ప్రశ్నాపత్రాలు పంపిణీతో పాటు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను గూర్చి పరీక్షాకేంద్రాల పరిశీలకులుతో పాటు చీఫ్ సూపరింటెండెంట్ లను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరిగే తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దూరవిద్య డిగ్రీ,పీజీ తదితర కోర్సుల పరీక్షలు సజావుగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదైనా పరీక్ష కేంద్రంలో సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని సరిచేసి విద్యార్థులు పరీక్షలు రాయుటకు ప్రశాంత వాతావరణము కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. పారదర్శకమైన పరీక్షల నిర్వహణే తమ ధ్యేయమని సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ పేర్కొన్నారు.

# ఎస్ఆర్కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు సుభాష్ చంద్రబోస జయంతి కార్యక్రమం





**విజయవాడ (పి.ఐ.బి.),జనవరి 23 (వార్తాప్రభ) :** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఈరోజు గన్నవరం నియోజవర్గం ఎనికెపాడు ఎస్ఆర్కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెమినార్ హాల్ నందు నేతాజీ జయంతి సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని ఎన్ఎస్ఎస్ యూనిట్ తో కలిసి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సుభాష్ చంద్రబోస్ పటానికి పూలమాలలు అర్పించి కార్యక్రమమును ప్రారంభించారు మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను స్థాపించి స్వాతంత్రం కోసం పోరాటమే ఆయుధమని విరోచితంగా సైనికులు తయారుచేసి స్వాతంత్రం రావడంలో తన వంతు పాత్రను వహించిన సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకుని యువత అంతా ముందుకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన సంక్షేమ శాఖ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో మాట్లాడవలసిన వారిలో ముందు వరుసలో సుభాష్ చంద్రబోస్ ఉంటారని ఆయన చేసిన సేవలు స్వాతంత్రం రావడంలో ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రాముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె రమేష్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి చిన్ని మరియు విద్యార్థులు యువత పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి..

## -బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ



**పెడన, జనవరి 23 (వార్తాప్రభ) :** ప్రపంచ దేశాలలో భారతదేశం కీర్తి పెరగడానికి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుకు రావాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శుక్రవారం చేవేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్లో జాతీయ క్రీడాకారుల సమక్షంలో స్కూలు విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లంకిశెట్టి మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, పెడన నియోజకవర్గం చిన్న గొల్లపాలెం లో పుట్టి ఐఏఎస్ కు అర్హుడైన ముత్యాల రాజు నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయం అని బాలాజీ అన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలతో చదివి ఎదగాలని సమాజానికి మూల స్తంభాలుగా విద్యార్థులు ఉండాలని బాలాజీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన ఆణిముత్యాలు వంటి విద్యార్థులు దేశ స్థాయిలో కీలకపాత్రలో ఉన్నారని బాలాజీ అన్నారు. జాతీయ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు ప్రభు పెడన నియోజకవర్గం కప్పలదొడ్డి గ్రామంలో జన్మించటం అదృష్టమని బాలాజీ అన్నారు. జాతి స్థాయిలో రాష్ట్ర స్థాయి-ంలో బాల్ బ్యాట్మెంటన్ లో గుర్తింపు పొందిన పోలీస్ అధికారులు కే. ప్రసాద్, మాదిరెడ్డి కుమార్ బాబు, కే. కృష్ణమూర్తి పోతేపల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ తోట రాజేష్ తదితరులు ప్రసంగించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కటకం పాండురంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదిమంది విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# ఐ.టి, విద్యాశాఖ లో సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్ : ఛైర్మన్ చలసాని ఆంజనేయులు





**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఐ.టి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు లోకేష్ ఫోటో ఉన్న కేక్ ను దివ్యాశీగుల పిల్లల మధ్య కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ ఫోటో ఉన్న ప్ల కార్డులను చేత బూనిన దివ్యాంగులు ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ నారా లోకేష్ మన రాష్ట్రానికి గూగుల్ వంటి అంతర్జాతీయ కశీపినీలను తీసుకువచ్చారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని ఉమా ప్రసాద్,యనమదల రమేష్ ,చలసాని రాజా, త్రిపురనేని సత్యన్నారాయణ, నందిగం స్వామి,వేమూరి శ్రీనివాసరావు,వెలగపూడి నాసరయ్య ,యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి, పాలడుగు శ్రీధర్ , హనుమంతు నాగేశ్వరరావు,మిక్కిలినేని ఈశ్వరరావు, మైనేని సోభన్ బాబు,గుమ్మడి శేషగిరి రావు,మజ్జిగ నాగరాజు, కొండపల్లి వెంకటేశ్వరరావు,కొలుసు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఆశాజ్యోతి ఫౌండర్ ప్రెసిడెంట్ మరీదు వెంకటస్వామి, సెక్రెటరీ, కరస్పాండెంట్ మరీదు మాధవీ లత, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**మైలవరం,జనవరి 23 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తాజాగా మంజూరైన చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు మైలవరం పట్టణంలోని తమ కార్యాలయంలో లబ్ధిదారుల కు శుక్రవారం అందజేశారు. రూ. 29.26 లక్షల ఆర్థిక సహాయం చెక్కులను 43 మంది లబ్ధిదారులకు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. రియంబర్స్మెంట్ చెక్కులతో పాటు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం సందేశ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. వీటిలో 30 మందికి రూ. 9,23,564 ల రీయంబర్స్మెంట్ చెక్కులు మంజూరు కాగా, 13 మందికి రూ. 20,02,578లు లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరైంది. వీటిని అందచేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్దిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188